తేది:13.07.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం మైక్రోబయాలజీ విభాగ లైబ్రరీకి దాదాపు రూ.12వేలు విలువ చేసే పుస్తకాలను కుప్పం పట్టణానికి చెందిన జి.దిలీప్ కుమార్ తన తల్లి విజయ కుమారి గారి కోరిక మేరకు ద్రావిడ విశ్వవిద్యాలయ మైక్రోబయాలజీ కోఆర్డినేటర్ డా.ఎస్.రాజేశ్వరరెడ్డి గారి చేతుల మీదుగా ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారికి అందజేశారు. దిలీప్ కుమార్ ప్రస్తుతం సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకుంటున్నారు. ఆయన అందించిన పుస్తకాలను విద్యార్థుల సౌకర్యార్థం మైక్రోబయాలజీ విభాగంలో ఉంచడం జరుగుతుందని వీసీ ఆచార్య ఇ.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా బయోటెక్నాలజీ విభాగాధిపతి డా.లోకనాథ వల్లూరి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.మస్తాన్, సహాయ ఆచార్యులు డా.వి.శ్రీనివాస్, డా.శ్రీప్రియలు దిలీప్ కుమార్‌ను అభినందించారు.



Mrs. Vijaya Kumari